**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ జి. చంద్రయ్య**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ యం.యస్.కె.జైస్వాల్**

**సి.యం.ఏ.నంబరు.68/2015**

**తీర్పు**: (తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి యం.యస్.కె.జైస్వాల్)

పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతం చేయాలన్నఅప్పీలుదారు/ /పిటిషనర్ అభ్యర్ధనను తిరస్కరిస్తూ పదమూడో అదనపు జిల్లా జడ్జి, నరసరావు పేట 23.12.2014న జి.డబ్ల్యు.ఓ.పి.నం.40/2014లో ఇచ్చిన తీర్పుపై ఈ అప్పీలు దాఖలైంది.

**2.** అంగీకరింపబడినట్లుగా, తన తాతగారు యం. చలమయ్య వీలునామా రీత్యా **20.12.1966** తేదీన రాసి ఇచ్చారని చెప్పబడుతున్న గుంటూరు జిల్లా, నరసరావు పేట, ఐలా బజారులో డోర్ నంబరు.**20-03-100** కలిగిన ఇంటిని అప్పీలుదారు పొందాడు. తేదీ.23-11-2002న వీలునామాదారు మరణించిన తర్వాత అప్పీలుదారు /పిటిషనర్ పూర్తి హక్కులతో దానికి యజమాని అయ్యాడు. తనకు సంక్రమించిన హక్కులను వినియోగిస్తూ అప్పీలుదారు తేదీ. 25-06-2009న ప్రస్తుతం 9 మరియు 7సంవత్సరాల వయస్సున్న తన ఇద్దరు మైనరు కొడుకుల పేర షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రడ్ గిఫ్ట్ డీడ్ ద్వారా రాసి ఇచ్చాడు. ఇప్పుడు, అప్పీలుదారు/పిటిషనరు తన మైనరు కొడుకుల విద్యా సంబంధిత మరియు ఇతర ఖర్చుల నిమిత్తం సదరు ఆస్తిని విక్రయించడానికి అనుమతి కోరుతున్నాడు.

**3.** షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతం చేయడానికి అత్యవసర అవసరాలు ఉన్నట్లుగా, అది మైనర్ బాలల విద్యా ఖర్చుల నిమిత్తం, రుజువు చేయడంలో అప్పీలుదారు /పిటిషనర్ విఫలమవ్వడంతో ట్రయల్ జడ్జి సదరు ఆస్తిని అమ్మడానికి అనుమతి ఇచ్చేందుకు నిరాకరించాడు. అందువలన, ప్రస్తుత అప్పీలు దాఖలైనది.

4. ప్రధానంగా, కేవలం మైనరు బాలల విద్యా సంబంధిత మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఆస్తిని అన్యాక్రాంతం చేయడానికి కోర్టు అనుమతిని కోరడమైంది.అంగీకరింపబడినట్లుగా, మైనరు బాలలది పసి వయసు. వాళ్లు రెండో తరగతి, ఒకటో తరగతి చదువుతున్నారు.ఇందువల్ల, మైనరు బాలల విద్యసంబంధిత మరియు ఇతర ఖర్చులు తట్టుకోవడానికి అప్పీలుదారు తనంతట తాను మైనరు బాలలకు బహుమతి గా ఇచ్చిన ఆస్తిని అన్యాక్రాంతం చేయాల్సిన బలవంతపు పరిస్థితుల వల్ల కోర్టు అనుమతి కోరడాన్ని అంగీకరించడం కష్టం. మైనరు బాలలకు బహుమతి గా ఇచ్చిన ఆస్తిని అన్యాక్రాంతం చేసిందుకు అత్యవసరము ఏదైనా ఉందన్న విషయం నిరూపించడానికి మరే ఇతర సమాచారం రికార్డులో ఉదహరించబడలేదు.అంతే కాదు, ప్రతిపాదిత విక్రయం మైనరు బాలల సంక్షేమం మరియు అభివృద్ధి కోసమని చెప్పడానికి ఎలాంటి ఆధారం కనిపించడం లేదు. అందువల్ల వివేకవంతుడైన ట్రయల్ జడ్జి, విషయాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని సదరు ఆస్తిని అమ్మడానికి అనుమతి నిరాకరించాడు.

5. రికార్డులోని అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత, అప్పీలుదారు తరపున విద్యావతుడైన న్యాయవాది వాదనలను విన్న తర్వాత, అప్పీలుదారుకు షెడ్యూలు ఆస్తి మైనరు బాలల కోసం అమ్మడానికి అనుమతి మంజూరు చేయడానికి ఇది తగిన కేసు కాదు అని మేము అభిప్రాయపడ్డాము. అప్పీలు అర్హమైన కేసు కాదు. అది కొట్టివేయదగినది.

6. తదనుసారం, సి.యం ఏ కొట్టివేయడమైనది. ఫలితంగా, వివిధ పిటిషన్లు, ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

జి. చంద్రయ్య, న్యాయమూర్తి .

ఎంఎస్ .కె.జైస్వాల్, న్యాయమూర్తి.

తేదీ. 19.02.2015